మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## భారీ వర్షాలు-అలుగు పారుతున్న కమలాపూర్ చెరువు



కమలాపూర్‌లో చెరువు అలుగుపారుతున్న దృశ్యం

**మనూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో కమలాపూర్ గ్రామ శివారులోని చెరువు అలుగు పారుతోంది. మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండలానికి పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కమలాపూర్ చెరువులోని వరద నీరు రావడంతో చెరువు నిండి అలుగుపారుతోంది. అలుగు పారు తున్న వరదనీరు పొలాల్లోకి చేరుకుంటుండటం పంటలు నీటి పాలవుతుండటంతో అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

## చేర్యాలలో క్షుద్ర పూజల కలకలం..భయాందోళనలో ప్రజలు

**చేర్యాల, ఆగస్టు 16,ప్రభాతవార్త :** పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసిన సంఘటన కలకలం రేపాయి.స్థానిక బస్‌స్టాప్ సమీపంలో ఓ వ్యక్తి దుకాణం ముందు గుర్తు తెలియని వ్యక్తులు దుకాణాదారుడి కుటుంబ సభ్యుల ఫొటోతో పాటు ఒక బొమ్మ, నిమ్మకాయలు,గుడ్లు,కుంకుమతో పాటు ముగ్గు ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఎప్పటిలాగే యజమాని శనివారం ఉదయం దుకాణం తెరిచేందుకు వెళ్లడంతో వాటిని చూసి ఆందోళనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.





జల దిగ్బంధంలో దుర్గమ్మ ఆలయం

# జోరు తగ్గని మంజీర

### జల దిగ్గంధంలోనే దుర్గమ్మ

**పరిస్థితి సమీక్షించిన కలెక్టర్,అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ**

**పాపన్నపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మంజీర జోరు తగ్గలేదు. సింగూరు నుండి విడుదల చేసి భారీనీరు..వరదగా మారి పోటెత్తుతుంది. మనవురం ఆనకట్ట పొంగి పొర్లుతుంది. దుర్గమ్మ ఆలయాన్ని ముంచెత్తుతు మంజీర పరవళ్ల తొక్కుతుంది.మూడో రోజు శనివారం కూడా రాజగోపురం లోనే దుర్గమ్మ పూజలు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట తహశీల్దార్ సతీష్, ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ ఏడుపాయలకు వచ్చి వరద వరిస్థితిని సమీక్షించారు. కీలక ప్రదేశాలను కలెక్టర్ సందర్శించారు. వరుస వర్షాలతో ఎగువ నుండి సింగూరు లోకి 31,400 క్యూసెక్కుల వరద నీరు చేరుతుంది.దీంతో ఇరిగేషన్ అధికారులు 6,8,9,10,11 నంబర్ గేట్లు ఎత్తి 43,300 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. గత రెండు రోజుల కన్నా వరదలు పెరిగాయి. రాజగోపురంలో దుర్గమ్మ ఉత్సవ విగ్రహానికి భక్తులు పూజలు చేస్తున్నారు. జలకళను తిలకించడానికి పెలిదప్రాంతాల నుండి పర్యాటకులు తరలి వస్తున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలి; కలెక్టర్ రాహుల్ రాజ్ ఏడుపాయల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్రాజ్ హెచ్చరించారు.ఈ రోజు సింగూరు నుండి నీరు ఎక్కువగా విడుదల చేయడంతో, ప్రవాహ ఉధృతి పెరిగిందన్నారు. మనవురం ప్రాజెక్టుఆలయం, మంజీర నది వైపు పర్యాటకులు వెళ్ళకుండా నిఘా ఉంచాలన్నారు. ఎక్కడి కక్కడ స్థావర్లు ఏర్పాటు చేసి నివారించాలని । సూచించారు. గజ ఈతగాళ్ళు 24 గంబలు అందుబాబులో ఉండాలని, చెప్పారు.ఎలాంటి ఇబ్బంది తలెత్తినా కంట్రోల్ రూంకు సమాచారంసూచించారు. గజ ఈతగాళ్ళు 24 గంటలు అందుబాబులో ఉండాలని క్కడి కక్కడ స్థావర్లు ఏర్పాటు చేసినివారించాలనఎర్యాటకులు వేళ్ళకుండా నిమాచెప్పారు. ఎలాంటి ఇబ్బంది తలెత్తినా కంట్రోల్ రూంకు సమాచారంఅందించాలని కోరారు.

# ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు

**రాత్రంతా నరకయాతనలో గ్రామస్థులు**



ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

**మునిపల్లి, ఆగస్టు 16(ప్రభాతవార్త):** భారీ వర్షాల కారణంగా ఇళ్లలోకి వరద నీరుచేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ఖమ్మంపల్లిలో శుక్రవారం కురిసిన వర్షానికి నీరు ఇళ్లలోకి చేరడంతో గ్రామస్థులు నరకయాతనకు గురయ్యారు. రాత్రంతా వర్షపు నీటిని బయటకు తోడేస్తూ జాగరణ చేశారు.గ్రామ పంచాయతి కార్యాలయం సమీపంలోని చిన్నచెల్మెడ రోడ్డు సమీపంలో గల నాలాపై వేసిన పైకప్పు కారణంగా వరద నీరు తమ ఇళ్లలోకి వస్తుందని గ్రామస్థులు తెలిపారు. గతంలో తాము గ్రామ కార్యదర్శికి,కలెక్టరుకు ఫిర్యాదు చేసిన ఫలింలేదని వారు వాపోయారు.శుక్రవారం కురిసిన వర్షానికి గ్రామానికి చెందిన మెస్త్రిబాబు, మొల్ల జలీల్, కోహిర్ అలీం, చాకలి ఎల్లయ్యతో మరో పది మంది ఇళ్లలోకి నీరు చేరడంతో వారు నానా ఇబ్బందులకు ఎదుర్కున్నామన్నారు.ఇళ్లలోకి నీటితో పాటు పాములు, తేళ్ల రావడంతో భయభ్రాంలకు గురయ్యామని తెలిపారు. నాలా ప్రక్కన గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టడంతో తమ ఇళ్లలోకి నీరు వస్తుందని గ్రామ పంచాయతికి ఫిర్యాదు చేసినా ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామానికి చెందిన గడీల సంగమేశ్వర్ వాపోయారు.ఏది ఏమైన వరద నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### కొండాపూర్, తేర్‌పోల్ వాగును పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కొండాపూర్, అగస్టు 16(ప్రభాతవార్త):** మూడు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రమైన కొండాపూర్ మరియు తెర్పోల్ గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగు ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఉందని తెలుసుకొని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శనివారం అక్కడికి చేరుకొని అక్కడున్న పరిస్థితులను పరిశీలించి. వాగు యొక్క ప్రవాహం గురించి వివరాలను స్థానిక తహసిల్దార్ బి అశోక్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున మండల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అదేవిధంగా వాగు ప్రవహించేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వాగు దాటి ప్రయత్నం చేయకూడదని ప్రజలకు తెలిపారు ఆయన వెంట సీఐ సుమంత్ కుమార్, ఎస్ఐ సోమేశ్వరి, ఏఈఈ, ఐఆర్ఆర్, ఫీల్డ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



వాగును పరిశీలిస్తున్న ఎస్పీ పరితోష్ పంకజ్

# భారీ వర్షాలు.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

**చేర్యాల, ఆగస్టు 16,ప్రభాతవార్త :** రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుసే అవకాశాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. శనివారం చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామ శివారులోఉన్న వంతెనతోపాటు మద్దూరు మండలంలోని గాగిళ్లపూర్ గ్రామ పరిధిలోని లో-లెవెల్ వంతెన (మత్తడి) ప్రదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వంతెనల వద్ద తీసుకోవాల్సి న జాగ్రత్తలను అధికారులకు తెలిపారు. ఒకవేళ లో-లెవెల్ వంతెనపై నుండి నీరు వెళుతున్నందున రాకపోకలు నిలిపివేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వంతెన కింద ఎలాంటి చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైన వాగుల, వంతెనలవద్ద నీరు పొంగిపొర్లినప్పుడు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దిలీప్ కుమార్, ఆర్ అండ్ బి ఏఈ తదితరులు ఉన్నారు.



గాగిళ్లాపురం మత్తడి ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హైమావతి

**యూరియా ఉంది.. ఆందోళన వద్దు..**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలోని రైతులకు సరిపోయేంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందొద్దని జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడారు. జిల్లాలోని రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. వానాకాలంకు సంబంధించి జిల్లాకు ఆగస్టులో 31931 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 26,500 మెట్రిక్ టన్నుల యూరియాను ఈనెల 15వరకు ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న యూరియాను జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతులకు యూరియా సరఫరా జరిగిందన్నారు. ప్రభుత్వం పక్షాన 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా, ప్రైవేటు డీలర్స్‌ద్వారా 5500 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 26,500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు. ఈనెల 31 వరకు మరో 5500 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం జిల్లాకు కేటాయించిందన్నారు. ఈనెల 18న 3వేల మెట్రిక్ టన్నులు, మరో వారంలో 3 వేల మెట్రిక్ టన్నులు వస్తుందన్నారు. ప్రైవేటు డీలర్స్‌ద్వారా మరో వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందన్నారు. మండలాల వారీగా రైతులకు సరి పడా యూరియా ప్రతి నిత్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

# భారీ వర్షాలు.. ప్రజలు బయటకు రావద్దు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**నర్సాపూర్ ఆగస్టు 16, ప్రభాతవార్త:** జిల్లాలో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో పర్యటించి రాయరావు చెరువు పూర్తిగా నీళ్లతో నిండుకుండలామారి అలుగు పారుతున్నందున కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించి పరిశీలించారు.అనంతరం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6,9 వార్డుల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నందున ఎవరూ పాడుబడిన ఇళ్లల్లో ఉండకూడదన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

అలాగే అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితు లను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇంకా రెండు మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం సూచించినందున అధికారులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అంతేగాక ప్రజలు దూర ప్రయాణాలను రద్దు చేసుకొని ఇండ్ల వద్దే ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మైపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, ఆర్ఐ పైజాల్, ఎస్సై లింగం, నాయకులు మురలీధర్‌యాదవ్, రమణారావు, రిజ్వాన్, దేవేందర్‌యాదవ్, అజ్మత్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



రాయరావు చెరువు చెరువు పూర్తిగా నీళ్ళతో నిండగా వనిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్


### సింగూర్ ప్రాజెక్ట్ వద్ద పోలీసుల బందోబస్తు

**మునిపల్లి, ఆగస్టు 16(ప్రభాతవార్త):** భారీ వర్షాల కారణంగా సింగూర్ ప్రాజెక్ట్ కు వరద నీరు చేరడంతో మండల పరిధిలో గల 5గేట్లు ఎత్తి వేయడంతో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మునిపల్లి పోలీసులు బదోబస్తు ఏర్పాటు చేశారు.సందర్శకులు అధిక సంఖ్యలో రావడంతో ఎస్సై తమ సిబ్బంది తో ప్రాజెక్ట్ వద్ద బందో బస్తు నిర్వహించారు. నీటి వైపు ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించాలి

**రాజీవ్ రహదారి దిగ్బందం.. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్లు చరిత్రలో లేదని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి మాజీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ రాజీవ్ రహదారిపై రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్నా రైతులకు సరైన యూరియా అందించడంలో విఫలమైందన్నారు. ప్రతిరోజు ఉదయం 4 గంటల నుండి రాత్రి వరకు యూరియా కోసం పలు ఫర్టిలైజర్ షాపుల వద్ద, ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల వద్ద రైతులు లైన్‌లో నిలబడినా యూరియా అందక పోవడం సిగ్గుచేటన్నారు. అధికారులు నో స్టాక్ బోర్డులు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మాజీ సిఎం కెసిఆర్ గజ్వేల్‌లో మార్కెట్ యార్డులలో, గోడౌన్లలో యూరియా నిల్వ ఉంచి రూ. 200 కోట్లతో రైల్వే రేక్‌పాయింట్ ఏర్పాటుచేసి యూరియా కొరత లేకుండా చూశారని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గజ్వేల్ నియోజకవర్గాన్ని చిన్నచూపు చూస్తూ రైల్వే రేక్ పాయింట్‌ను తీసివేశారని, యూరియా అందుబాటులో లేకుండా చేశారన్నారు. జిల్లాలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ తన నియోజకవర్గానికి ఎలాంటి యూరియా కొరత లేకుండా చూస్తున్నారని, సిద్దిపేట, గజ్వేల్‌ను ఎందుకు పట్టించుకోవడంలేదని విమర్శించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సైతం తన నియోజకవర్గంలోని రైతులకు కావాల్సిన యూరియా అందిస్తున్నారని, సిద్దిపేట, గజ్వేల్‌పై సవతి తల్లి ప్రేమ చూపించడం సరైందికాదన్నారు. రైతాంగానికి సాగునీరు అందించాలన్న లక్ష్యంతోనే కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టులు నిర్మిస్తే కనీసం కాల్వలద్వారా రైతులకు నీరు ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. గజ్వేల్ రేక్ పాయింట్ పునరుద్దరించకపోతే మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల ద్వారా రైతులకు సాగునీరు అందించకపోతే వంటిమామిడి నుంచి దుద్దెడ వరకు ఉన్న అన్ని గ్రామాల రైతాంగాన్ని ఏకంచేసి రాజీవ్ రహదారిని దిగ్బందం చేసి వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ప్రభుత్వం మెడలు వంచైనా రైతులకు యూరియాను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లలో నీళ్లుఉన్నా రైతుల పంటలు ఎండిపోతున్నా సకాలంలో నీరు అందించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి ధర్నావద్దకు చేరుకొని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి మాజీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డిలతో మాట్లాడి రైతులకు సరిపడా యూరియాను అందిస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి యూరియాను తీసుకువస్తున్నట్లు తెలిపారు. 3వేల మెట్రిక్‌టన్నుల యూరియాను తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ నుండి ఇప్పటివరకు ఎంతమంది రైతులకు యూరియా అందించామో పూర్తి సమాచారం ఉందని, ప్రతి మండలానికి ఎంత అవసరమో అంత యూరియా అందిస్తామన్నారు. శనివారం 75 మెట్రిక్ టన్నుల యూరియా గజ్వేల్‌కు వచ్చిందని వర్షం పడడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. మరో 500 మెట్రిక్ టన్నులు సోమవారం వరకు వస్తుందని తెలిపారు. దీంతో ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ యూరియా కోసం రైతులు వస్తే అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారులు రైతులు అందరికీ యూరియా అందించే విధంగా చూడాలని పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి రైతులు, బిఆర్‌ఎస్ నాయకులు ధర్నా వద్దకు చేరుకోగా గజ్వేల్ ఏసిపి నర్సింహులు పెద్దఎత్తున పోలీసులను మోహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టారు. అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ధర్నా చేస్తున్న సమయంలో రింగ్‌రోడ్డు నుండి వాహనాలను తరలించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాదాసు శ్రీనివాస్, బెండె మధు, నూనె కుమార్‌యాదవ్, దేవి రవీందర్, కోల సద్గుణ, అంజిరెడ్డి, జుబేర్‌పాషా, శ్రీనివాస్‌రెడ్డి, పంగ మల్లేశం, బొల్లారం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




ప్లకార్డులతో రాజీవ్ రహదారిపై నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి



కొట్టుకుపోయిన బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

## కాంజీపూర్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**

**నారాయణఖేడ్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** వర్షాల కారణంగా కొట్టుకు పోయిన కాంజీపూర్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని అధికారులను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశించారు. శనివారం వర్షాల కారణంగా కాంజీపూర్ బ్రిడ్జి కొట్టుకుపోయిందని తెలుసుకుని వెంటనే వచ్చి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ కాంజిపూర్ తండా రోడ్డును, బ్రిడ్జి మంజూరు చేయడం జరిగిందని త్వరలో టెండర్లను పిలుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, దారం శంకర్‌సేట్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, సంగన్న న్యాయవాది, పండరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జ్ఞానేశ్వర్‌పాటిల్ పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ అనిల్ ఆచూకీ తెలుసుకోవాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బాధితుల వినతి**



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

**కొమురవెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్‌కు చెందిన తోట అనిల్ ఆర్మీ జవాన్ 9 రోజులుగా ఆచూకీ తెలియడం లేదని వెంటనే తెలుసుకోవాలని కోరుతూ శనివారం బిజెపి మండల అధ్యక్షురాలు బూర్గోజు స్వరూపతో కలిసి అనిల్ భార్య, తల్లిదండ్రులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరగా ఆర్మీ జవాన్ అనిల్ ఆచూకీ తెలిపాలని కోరారు. మంత్రి బండి సంజయ్ స్పందిస్తూ పంజాబ్ అంబాలలోని ఆర్మీ అధికారులను అనిల్ మిస్సింగ్ పై విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**బిఆర్‌ఎస్ నాయకులు ఎన్.వై.యాదవ్**

**మిరుదొడ్డి, ఆగస్టు 16,ప్రభాతవార్త:** స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ సర్కారు కాలం వెల్లదీస్తుందని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎన్.వై.యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మోతె గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నిక ల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తప్పదన్న భయంతోనే ఎన్నికల నిర్వహణకు ముందుకు రావడం లేదన్నారు. కాంగ్రెస్ సర్కారు ఇప్పటికైన ప్రత్యేక చొరవ తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.




వివరాలు తెలుపుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

## మెదక్ ఎస్‌బిఐలో చోరీకి యత్నం

**చరవాణిలో వీడియోలు చూస్తూ దొంగతనాలు**

మెదక్ టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త: మద్యం, చెడు అలవాట్లకు బానిసలై చరవాణిలో వీడియోలు చూస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు పట్టుకున్నారు.పోలీస్ జిల్లా ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఎస్పీ శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఈ నెల 7 న మెదక్ పట్టణంలోని ఎస్బీఐ బ్యాంకు లో దొంగతనానికి ప్రయత్నం చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వెల్దుర్తి మండలం మనేపల్లికి చెందిన శ్రీకాంత్,లింగం, ప్రసాద్ ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి కౌడిపల్లి వైన్స్ లో దొంగలించిన మద్యం సీసాలు, దొంగత నానికి ఉపయోగించిన సుత్తె, గడ్డపార, శానాం, తాడు, సంచులు బైకులను, గుమ్మడిదల వద్ద ఏటీఎం దొంగతనానికి ఉపయోగించిన ట్రాక్టర్ ను, మరో రెండు ఆటో లను స్వాధీనం చేసుకు న్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో సహాకారం చేసిన డి.మహేష్, అతని బృం దం, ఎస్ఐ అమర్, కానిస్టేబుళ్ల నర్సింలు, నిఖిల్, మల్లేశం, కౌడి పల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి, కానిస్టేబుల్ బాగయ్యను అభినందించారు.

## చేపల వేటకు వెళ్లి కొట్టుకుపోయిన యువకుడు

**కాపాడిన గొల్లగూడెం యువకులు**

**టేక్మాల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** కురిసిన భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నా నిర్లక్ష్యవైఖరితో ఓ యువకుడు చేపల వేటకు వెళ్లి ప్రమాదంలో చిక్కాడు. టేక్మాల్ పెద్ద చెరువు అలుగు వద్ద గొల్లగుడెంకు చెందిన చేపలవేట చేస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి నీటి ప్రవాహాల్లో కొట్టుకుపోతూ దగ్గరలో ఉన్న చెట్టు కొమ్మను పట్టుకుని ఉండిపోయాడు. ఇది గమనించిన యువకులు అప్రమత్తమై చేపల వలను తాడుగా మార్చి ఆ తాడును విసిరి యువకుడి ప్రాణాలను కాపాడారు. ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో ఉపిరి పిల్చుకున్నారు. కాపాడిన యువకుల తీరును గ్రామస్తులు అభినందించారు.



ప్రవాహంలో కొట్టుకు పోయిన వ్యక్తిని కాపాడిన యువకులు

